# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459




సంపుటి - 01 | సంచిక - 231 | హైదరాబాద్ | బుధవారం | 04- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


## హైదరాబాద్ గ్లోబల్ సిటీగా

# మారుస్తాం

- హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా
- ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు
- నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా?
- కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలి
- కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి
- పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- ఫ్యూచర్ సిటీ పేరుతో... [note: as printed] పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ దే
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో రైజింగ్ ఉత్సవాల నిర్వహణ




**హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాక్షేత్రం:**

హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక మిగతా 2లో...

## నేర నియంత్రణ చట్టాలు

# బలమైన ముందడుగు

- బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
- భారతీయులను దోంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
- చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



2 లో

## ఎన్‌కౌంటర్ పరిణామాలు,

## పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

- తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ




**హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాక్షేత్రం:**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా మిగతా 2లో..

## భవనాల లే ఔట్ల అనుమతులు

# మరింత సరళం

- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాక్షేత్రం:**

భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మిగతా 2లో..

## మహారాష్ట్ర తదుపరి

## ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్!

- డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్
- 5న ప్రమాణస్వీకారం

**ముంబై, నవంబర్ 3(ప్రజాక్షేత్రం:**

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే .. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు



ఇంకా పూర్తి కాని కారణంగా.. ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా మిగతా 2లో..

## తాజ్ మహల్‌కు

## బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు


2 లో

## ఢిల్లీకి రావాలంటేనే

## విసుగు కలుగుతోంది!

- కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుంది
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు


2 లో

## ఈనెల 5న ఇందిరమ్మ

# ఇళ్ల పంపిణీ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు
- ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు
- ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన
- లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



**హైదరాబాద్,డిసెంబర్3(ప్రజాక్షేత్రం:**

తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు మిగతా 2లో..

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
బుధవారం 04 డిసెంబర్ 2024

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

మెదటి పేజీ తరువాయి

సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుంద ని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, 7 వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హెూదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాద్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా? గుజరాత్ కు వలసపోతారా? మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్ధమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూ రితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయ న్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటా యించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 మురికివాడల్లో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడా నికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు. ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేం దుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధం గా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చా లన్న సంకల్పంతో పస రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావల సిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడించారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన టిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుని పదేళ్లు కాలం వెళ్లదీశారని ఆరోపించా రు. పదేళ్లు పాలించి పది పైసలు కూడా నగరం కోసం ఖర్చు చేయని బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ. . ప్రభుత్వంపై విమర్శలను గుప్పిస్తున్న ప్రతిపక్షం పై మండిపడ్డారు. మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకుని చిరస్థాయిగా జీవించి చూపించాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి ప్యాలెస్ లో ఉండడం సరికాదన్నారు. కాగా ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.5827 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ఆయన ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను ఆయన అందించారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్‌తో కూడిన కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్‌వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం ఫిబ్రవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

మెదటి పేజీ తరువాయి

సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే. ఐలమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమద్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరేఖ, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.

## మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్!

మెదటి పేజీ తరువాయి

కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## ఢిల్లీకి రావాలంటేనే విసుగు కలుగుతోంది!

న్యూఢిల్లీ,డిసెంబర్3(ప్రజాక్షేత్రం):

దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యస్థాయి తీవ్రంగా పెరుగుతుండటంతో ఇక్కడకు రావాలంటేనే విసుగు కలుగుతోందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. తనకు ఢిల్లీలో నివసించడం ఏమాత్రం ఇష్టం ఉండదన్నారు. కాలుష్యం కారణంగా ఇన్‌ఫెక్షన్ సోకుతుండటంతో తనకు ఢిల్లీకి రావాలనిపించడం లేదన్నారు. ఢిల్లీలో కాలుష్యం బాగా ఉందన్నారు.తాను ఢిల్లీకి వచ్చే ప్రతిసారీ కాలుష్యం భయంతో వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తుంటానన్నారు. శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే కాలుష్య నివారణకు ఉత్తమ మార్గమన్నారు. మన దేశం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందన్నారు. లక్షల కోట్ల విలువైన దిగుమతుల నేపథ్యంలో ఈ ప్రభావం మన ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, జీవావరణంపై పడుతోందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహించడం ద్వారా శిలాజ ఇంధనాల దిగుమతులను తగ్గించుకోవచ్చని వ్యాఖ్యానించారు.

## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

మెదటి పేజీ తరువాయి

మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధు నాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి ప్రక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్స రాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన..

ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్ధాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజ లో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరా బాద్ అగ్ర స్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరా బాద్‌లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వేర్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్కైర్ ఫీట్ ఆఫీస్ స్పెస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళికృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

## మందకృష్ణ మాదిగని వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి - ఎంఎస్ఎఫ్




- కొమ్ము శేఖర్ మాదిగ
- ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి
- పల్లెర్ల సుధాకర్ మాదిగ ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి

హైదరాబాద్ డిసెంబర్ 03 (ప్రజాక్షేత్రం):

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ని వ్యక్తి గతంగా విమర్శిస్తున్న వర్గీకరణ వ్యతిరేకులారా ఖబర్దార్...తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎ స్ఎ ఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఎం ఎస్ ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో విలేక రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ..30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగని వర్గీకరణను వ్యతి రేకించే స్వార్థపరులైన కొందరు మాల మనువాదులు రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు, సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యా ర్థి సంఘాలు, ప్రజాస్వామ్యవాదులందరూ వర్గీకరణకు అనుకూ లంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకట స్వామికి మంత్రి పదవి రావడం కోసమే స్వలాభం కోసం పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు. మందకృష్ణ మాదిగ మీద ఇలాగే అవాకులు చవాకులు పేలితే వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో.. ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, సీనియర్ నాయకులు దుప్పెల్లి అనిల్ మాదిగ, సామ్రాట్ అజయ్ మాదిగ, విజయ్ మాదిగ, కొల హరీష్ మాదిగ, కూర్పటి ఆంజనేయులు మాదిగ, కనకపూడి మహేందర్ మాదిగ, రమేష్ మాదిగ, ప్రణయ్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, శాల్మీయ తదితరులు పాల్గొన్నారు.

### నేర నియంత్రణ చట్టాలు

## బలమైన ముందడుగు

చండీఘడ్,డిసెంబర్3(ప్రజాక్షేత్రం:

రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం.

ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ,డిసెంబర్3(ప్రజాక్షేత్రం:

గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్త మైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అను మానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

## ఈనెల 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

మెదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్ కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయం లో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంత రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్‌కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నా రు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్ కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.

# కుళ్ళిన మాంసం విక్రయిస్తున్న కామత్ హోటల్

- పైన నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు అప్పారావు, నందాజీలపై తక్షణ చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్‌కు బసవ కృష్ణమూర్తి వినతి



**విశాఖపట్నం, బీచ్ రోడ్, డిసెంబర్3(ప్రజాక్షేత్రం):**

కుళ్ళిన మాంసం విక్రయిస్తున్న బీచ్ రోడ్ కామాత్ హోటల్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ రాజేటి బసవ కృష్ణమూర్తి విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సోమవారం సాయంత్రం 06.44 నిమిషాలకు లాసెన్స్ బే వద్ద ఉన్న కామత్ హోటల్ వద్ద కౌజు కోడి మాంసాన్ని కొనుగోలు చేయడం జరిగిందని (బిల్ నెం. 988). 20 నిమిషాల తర్వాత అది తినే ప్రయత్నం చేయగా కుళ్ళిన వాసన రావడంతో ఫుడ్ సేఫ్టీ అధికారి అప్పారావుకు (9912199284) ఫోన్ చేయగా " నేను బయట ఉన్నాను, ఇప్పుడు రాలేను, మా డిపార్ట్మెంట్ కి సిబ్బంది కొరత ఉంది, రేపు ఉదయం వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయండి. అప్పుడు యాక్షన్ తీసుకుంటాం, ఇప్పుడు మీకు అర్జంట్ అయితే నందాజీకి ఫోన్ చేయండి" అని 9849047761 నెంబర్ ఇచ్చారని. నందాజీని సంప్రదించగా "ఇది నా పరిధిలోకి రాదు, కుళ్ళిందని ల్యాబ్ కి పంపినా ప్రూవ్ చేయలేం, మీరు జర్నలిస్ట్ కదా ఆర్టికల్ రాసుకోండి అని నిర్లక్ష్యంగా మాట్లాడారని అన్నారు. ఒక పత్రిక సంపాదకుడైన తాను ఫోన్ చేస్తే ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఇక సామాన్యుడి పరిస్థితి ఎలా ఉంటుందో అని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా గ్రూప్ లో ఈ విషయం పోస్ట్ చేసిన అనంతరం అప్పారావు "నేను అక్కడికి వస్తున్నా అని ఫోన్ చేయండి జరిగిందని. ఈ నందాజీ అనే అధికారి గత ఆరు సంవత్సరాలుగా విశాఖనగరంలోనే తిష్ట వేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కలుషిత ఆహారాన్ని కుళ్ళిన మాంసాన్ని అమ్ముతున్న హోటల్ లను ప్రోత్సహిస్తున్నారని. కుళ్ళిన ఆహార పదార్థాలు విక్రయిస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కామత్ హోటల్ పైన, నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటళ్లకు కొమ్ముకాస్తున్న అవినీతి అధికారులపైన తక్షణ చర్యలు తీసుకోవాలని, కలుషిత ఆహార విక్రయాలపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా నగరంలోని స్టార్ హోటళ్ళ ముసుగులో నిల్వ ఉంచిన కుళ్ళిన కల్తీ ఆహారాన్ని విక్రయిస్తున్న హోటళ్ళ పై నిరంతరం పర్యవేక్షించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు.

# తాండూర్ పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాలు..

- చేసిన అభివృద్ధిని గర్వంగా చెప్పుకుంటా
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవాల ర్యాలీ...



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే చెప్పినవన్నీ చేసి తీరుతుందని తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన నేపథ్యంలో మంగళవారం తాండూరులో చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పార్టీ నేతలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇండ్లు, పింఛన్, రేషన్ కార్డులు అందించిందని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500లకు గ్యాస్ సిలిండర్ ఇస్తుందన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. స్కూళ్లలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, పుస్తకాలు ఇవ్వడంతో పాటు మెస్ చార్జీలు పెంచి.. క్వాలిటీ ఫుడ్ అందిస్తుందన్నారు. త్వరలో తాండూరులో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాబోతుందన్నారు. పదేళు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగం అంటూ ఇచ్చిన హామిని విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 50వేల ఉద్యోగాలు, అందులో 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి సర్కారుకు దక్కుతుందన్నారు.గ్రూప్-1, డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేయడమే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంకు మంచి పేరు రాకుండా విష ప్రచారం చేస్తుందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు, ఫించన్లు, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు ఇచ్చి తీరుతుందన్నారు. తాండూరు నియోజకవర్గానికి త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కాబోతుందన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చిలుక వాగు ప్రక్షాళన కోసం టెండర్లను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని గొల్ల చెరువులో రూ. 5 కోట్లతో మురుగునీటి శుద్ధీకరణ ప్రాజెక్టు చేపట్టడం జరుగుతుందన్నారు.అదేవిధంగా అమృత్ 2.0 కింద రూ.30 కోట్లతో తాండూరులో ట్యాంకులు ఏర్పాటు చేసి ఇంటింటికి తాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతందన్నారు. దీంతో పాటు తాండూరులో అండర్ డ్రైనేజీ ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో తాండూరు అభివృద్ధికి దాదాపు రూ. 500 కోట్లు సాధించానని ఎక్కడైనా గర్వంగా చెప్పుకుంటానని ఉద్ఘాటించారు. చివరగా పట్టణంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ప్రజలు బహిరంగా ప్రదేశాల్లో చెత్త వేయకుండా.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వహింస్తున్న సంకల్పంలో అందరుభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మరోవైపు కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పట్టణంలోని పురవీధుల్లో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, విజయదేవి, సోమశేఖర్, బోయరవి, మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల, కోఆప్షన్ సభ్యులు వెంకట్రామ్ నాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ గౌడ్, భీమప్ప, మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, అధికారులు, ఆర్పీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్




**పెందుర్తి, డిసెంబర్ 3 (ప్రజాక్షేత్రం):**

గవరపాలెం పంచాయతీ గొల్లల పాలెం గ్రామంలో విశాఖ ఫాస్టర్స్ మరియు చర్చెస్ ఫెడరేషన్ పెందుర్తి వారి ఆహ్వానం మేరకు క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ఫాస్టర్స్‌తో ఆశీర్వాదం స్వీకరించి న అనంతరం చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు ప్రారంభించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు మాజీ శాసనసభ సభ్యులు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ దెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ లిపీలా గోవింద సత్యనారాయణ లి , మండల పార్టీ అధ్యక్షులు కోరోపోలు రామునాయుడు , కరక దేముడు ,గొల్లల పాలెం మాజీ సర్పంచ్ కోరుబిల్లి సుందర్ రావు,చెల్లారావు , దాట్ల మధు, అప్పల రాజు, జగన్మోహన్ పాత్రుడు ,జయ్ కృష్ణ,ఈశ్వరావు, వడ్డాది శివ , సత్య నారాయణ , స్వరూప్ , బయలుపూడి హరి గోపాల్ ,రాపర్తి కిషోర్ , గొర్లీ అప్పారావు , %తీ.ం% నాయుడు , విశాఖ పాస్టర్స్ అండ్ చర్చ్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు మరియు పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులూ కార్యకర్తలు ఈ యొక్క క్రిస్మస్ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాపాలనవిజయోత్సవసంబరల్లో వికారాబాద్ మున్సిపల్ఆధ్వర్యంలో 2కే రన్..



**వికారాబాద్, డిసెంబర్ 3( ప్రజాక్షేత్రం ):**

ఎన్నెపల్లి నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ గారు, జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి,మరియు అడిషనల్ కలెక్టర్లు వివిధ శాఖల అధికారులతో కలిసి 2కే రన్ లో పాల్గొన్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ. సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖలో అర్.జే.సి కార్యాలయాన్ని ప్రారంభించిన టీజేఎఫ్ ఫౌండర్ ఈశ్వర్ చౌదరి..



**సీతమ్మధార, డిసెంబర్ 3(ప్రజాక్షేత్రం):**

విశాఖ సీతమ్మధారలో రాయల్ జాబ్స్ కన్సల్టెన్సీ (అర్.జే.సి) కార్యాలయాన్ని తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం ఫౌండర్ ప్రెసిడెంట్ ఈశ్వర్ చౌదరి తన చేతుల మీదుగా ప్రారంభించారు.. ఇ సందర్భంగా ఈశ్వర్ చౌదరి మాట్లాడుతూ ఇప్పటికే ట్రూత్ న్యూస్ చానల్ ప్రారంభించి నిరంతరం ప్రజల సమస్యల పై పోరాటం చేస్తూ నేడు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించమే లక్ష్యంగా రాయల్ జాబ్స్ కన్సల్టెన్సీ ప్రారంభించిన ఎండీ కిట్టుని ప్రత్యేకంగా అభి నందించారు.. ఇటివలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా రాయల్ జాబ్స్ కన్సల్టెన్సీ లోగో ఆవిష్కరించడం శుభపరిణామం అని ఈశ్వర్ చౌదరి తెలిపారు.. టీజేఎఫ్ తరుపున అర్.జే.సి కి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని ఇటువంటి మంచి కార్యక్రమానికి వేదికగా నిలుస్తున్న అర్.జే.సి కార్యాలయాన్ని తన చేతులు మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు.. ఇ సందర్భంగా అర్.జే.సి సిబ్బంది అందరికి చౌదరి తన శుభాకాంక్షలు తెలిపారు. ఇ కార్యాక్రమంలో అర్.జే.సి ఎండీ కిట్టు డైరెక్టర్లు కిషోర్, శ్రీనివాస్, క్రాంతి, జాత్విక్ మరియు ఆర్జేసి కార్యాలయ సిబ్బంది.

## ఒక చేయితో న్యాయం ఇంకో చేయితో సాయం

- అదే అతను నైజం



**విశాఖపట్నం, డిసెంబర్ 3(ప్రజాక్షేత్రం):**

ప్రముఖ న్యాయవాది ఆంధ్రప్రదేశ్ లాయర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాంద్రేగుల లీలా హరిప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా వందే భారత్ బ్లడ్ సెంటర్ నందు నిర్వహించారు. వందే భారత్ బ్లడ్ బ్యాంక్ అధినేత వినోద్ బాలు, మరియు ఊరుకూటి చైతన్య (హ్యూమన్ రైట్స్ జోనల్ ప్రెసి డెంట్) ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసారు. ఈ కార్యక్రమంలో గేడ్డం రమేష్,గౌరీష్, శరగడం మహేష్, దొడ్డి చందు,పీల బాలా, ట్రావెల్స్ సాయి,అల్లక సురేష్,ఆళ్ళ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ ప్రోత్సాహంతోనే చిన్న పత్రికల మనుగడ

- అన్ని కమిటీల్లో ప్రాతినిధ్యము కల్పించాలి




**సీతంపేట,డిసెంబర్ 3(ప్రజాక్షేత్రం):**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే చిన్న పత్రికల మనుగడ సాధ్యమని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు అన్నారు. మంగళవారం విశాఖలోని సీతంపేట వద్ద ఒక ప్రైవేట్ కార్యాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనుబంధమైన స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ చిన్న పత్రికల మనుగడకు ప్రభుత్వాలు తరచూ ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం పరితపిస్తూ అవిశ్రాంతంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చిన్న పత్రికలకు అన్నివిధాలా అండగా నిలుస్తుందని శ్రీనుబాబు అన్నారు. ప్రజా సమస్యలను నిత్యం ప్రభుత్వ దృష్టికి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళుతూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న చిన్న పత్రికలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీనుబాబు అన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ, ప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్న,మధ్య తరగతి పత్రికలకు అన్ని కమిటీల్లో ప్రాతినిధ్యము, కల్పించి,తరచుగా ప్రకటనలు ఇచ్చి అండగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.అనంతరం గంట్ల శ్రీను బాబు, నారాయణ,జీ శ్రీనివాస్ లను స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.ఈ సమావేశంలో స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ ఎస్ జగన్మోహన్,కార్యదర్శి కే శ్రీనివాస్,గౌరవ సలహాదారు మహేష్ బాబు,కోశాధికారి కే వీ శర్మ,ఉపాధ్యక్షులు చక్రపాణి,వెంకట రెడ్డి, సంయక్త కార్యదర్శులు రాజశేఖర్, ప్రసాద్,కార్యవర్గ సభ్యులు రాము,హరి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కస్టడీకి లగచర్ల దాడి ఘటన నిందితుడు సురేష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, అధికారులపై డాడీ ఘటన నిందితుడు సురేష్ ను పోలీసులు కస్టడీ లోకి తీసుకున్నారు. సంగారెడ్డి జైలు నుంచి కస్టడీ లోకి తీసుకున్న వికారాబాద్ పోలీసులు తాండూర్ డి.ఎస్.పి ఆఫీస్ కు తరలించారు. కేసులో%ూ%2 నిందితుడు సురేష్ ను రెండు






రోజులపాటు విచారించనున్నారు.ఈ కేసులో %ూ%1 కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి కాగా,సురేష్ %ూ%2. డాడీ సందర్భంగా వీరిద్దరి మధ్య జరిగిన ఫోన్ సంభాషణలు మరియు తదితరులపై విచారించనున్నారు

## బూనీడులో రెండో రోజు కొనసాగుతున్న నిరసన



**కొత్తపల్లి డిసెంబర్ 3 (ప్రజాక్షేత్రం):**

నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలం బూనేడ్ గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని చేపట్టిన నిరసన కార్యక్రమంలో రెండో రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మద్దతు తెలిపారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నూతనంగా ఏర్పడిన కొత్తపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వ కార్యాలయాలను బూనేడు గ్రామంలో ఏర్పాటు చేయాలని కోరారు.

## నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా - ఎమ్మెల్యే



**చంద్రుగొండ డిసెంబర్ 3 (ప్రజాక్షేత్రం):**

అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే ఆదినారాయణ అన్నారు అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో ప్రతి స్కూలు నందు మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేస్తున్నామని మరియు ప్రతి గ్రామంలో రెండు లేదా మూడు ఎల్ఈడి లైట్లు మా ప్రతిపాదనలో ఉన్నట్లు తెలిపారు. మంగళవారం చంద్రుగొండలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. నాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం PRAJA KSHETRAM
బుధవారం 04 డిసెంబర్ 2024

# వందల ప్రాణాలు ఆవిరైపోతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కులుకు లేదు మేలుకు లేదు

- జాతీయ రోడ్డు బీజాపూర్ హైవే పనులు వెంటనే ప్రారంభించాలి.
- వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్న పట్టించుకోరా.
- ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోండి.
- చేవెళ్ల ప్రాంత ప్రజల ప్రాణాలు కాపాడండి.
- చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లొల్ల కార్తీక్ రెడ్డి.
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి.
- కె. ఎస్ రత్నం చేవెళ్ల నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇన్చార్జి





**మొయినాబాద్ డిసెంబర్ 3 ప్రజాక్షేత్రం:**

ఇటీవల ఆలూర్ గ్రామ చౌరస్తా చేవెళ్ల మండల్ సమీపంలో కూరగాయలు అమ్మేకునే చిరు వ్యాపారుల మీదకు లోడింగ్ భారీ వాహనం వారిపై నుండి వెళ్ళింది పది మంది అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే ఇంతకు ముందు కూడా ప్రొద్దుటూరు గ్రామ భార్య భర్తలు కూడా మరణించడం జరిగింది ఇల ఎన్నో సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.జాతీయ రోడ్డు బీజాపూర్ హైవే పై నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయి రోడ్డున పడుతున్న వందలాది కుటుంబాలు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు జాతీయ రోడ్డు కేంద్రం నుండి అనుమతులు వచ్చిన ఇంకా పనులు ప్రారంభించలేదు ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోవాలని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా చేవెళ్ల నాయకులు రోడ్లపైకి వచ్చి ధర్నా నిర్వహిస్తున్నారు.ప్రజల ప్రాణాలు పోతున్న అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉన్నారు.వందల సంఖ్యలో ప్రాణాలు బలికొంటున్న రోడ్డు. ఇంకా ఎన్ని కుటుంబాలు రోడ్డున పడాలి అని వారు మండిపడ్డారు.రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.రోడ్డు పనులు వెంటనే ప్రారంభించకపోతే రోడ్లపై పెద్ద ఎత్తున నిరసనలకు కార్యక్రమాలకు చేపడతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, దేశామల్ల ఆంజనేయులు,జీవంత్, జగన్మోహన్ రెడ్డి, దా రెడ్డి వెంకటరెడ్డి, ఏం. ఎ. రావుఫ్, మాణిక్ రెడ్డి, సుధాకర్ యాదవ్,డప్పు రాజు,భాస్కర్, షాబాద్ ప్రవీణ్, ఖయ్యూం, ఆ%శీ%జాద్, రాజు, షరీఫ్, రవి, షఫీ, చిన్న, నరసింహ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మర్పల్లి మండల తాసిల్దార్ మునిరోదిన్ తిరిగి బాధ్యత తీసుకున్నారు





**వికారాబాద్,డిసెంబర్3(ప్రజాక్షేత్రం)**

వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి మండల తహసిల్దార్ ఇటీవలే అస్వస్థకు గురికావడంతో పది రోజులు సెలవుపై వెళ్ళిన మర్పల్లి తాసిల్దార్ మునిరొద్దిన్ తిరిగి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మంగళా వారం మర్యాపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం రాములు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నే సురేష్ యాదవ్, రాచన్న ,మాజీ ఎంపీటీసీ మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి బాబా, పాండు, తదితరులు ఉన్నారు.

## శ్రీ ప్రతిభ విద్యాలయలో తల్లిదండ్రుల సమావేశం



**ప్రత్తిపాడు,డిసెంబర్ 03(ప్రజాక్షేత్రం):**

ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ సర్వ తో ముఖాభివృద్ధికి ఉత్తమమైన వాటిని మీ బిడ్డకు ఇవ్వడం కోసం, మేము లీడ్ సిస్టం ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రతి విద్యార్థికి జీవితంలో విజయం సాధించేందుకు ఐదు స్కిల్స్ తో అవకాశం కల్పిస్తూ, లీడ్ సిస్టంతో విద్యార్థులు, ఉపాధ్యాయు లు సదుపాయాలు పొందుటకు, వారి పురోగతిని గుర్తించి తెలుసు కోవడానికి లీడ్ స్టూడెంట్ ఆప్ యాక్సిస్ లభించడం కోసం ముఖ్యంగా లీడ్ మాస్టర్ క్లాస్ మరియు ఛాంపియన్ షిప్ జాతీ య స్థాయి పోటీల్లో పాల్గొని అవకాశం కల్పించి అభ్యాస ప్రయా ణాన్ని ఆరంభించి జీవితంలో ఎలా విజయం సాధించగలరో తెలుసుకోవడం కోసం అంతర్జాతీయ ప్రామాణిక విద్య కోసం విద్యార్థినీ విద్యార్థులకు అందుబాటులో ఉంటున్నామని,ఈ సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లితండ్రులు స్పందిస్తూ మా బిడ్డలకు ఉత్తమమైన వాటిని ఇవ్వండి అంతర్జాతీయ ప్రామాణిక విద్య అందిస్తున్నారని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేవేళ్ల రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం

- వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3( ప్రజాక్షేత్రం ):**



హైదరాబాద్ - బీజాపూర్ జాతీయ రహదారిపై చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని ఆలూరు గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం బాధితులను మరియు బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలి.చేవెళ్ల పార్లమెంటు పరిధిలోగల ఈ జాతీయ రహదారి విస్తరణ పనులు ప్రజల ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి, భద్రతతో కూడిన ప్రయాణానికి ప్రజల అవసరాలకు అనుగుణంగా సకాలంలో ప్రారంభించక, ఆలస్యమవడంవల్ల ప్రమాదాలకు కారణమగుచున్నది దీనికి కారణమయిన ప్రజాప్రతినిధులు మాజీ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రోడ్డు ప్రమాద ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రస్తుత తమ పదవులకు రాజీనామా చేయాలి.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత నిజాం కాలం నాటి అతి భారీ వేప చెట్లు రోడ్డుకి ఇరువైపులా ఉన్నప్పటికీ సుమారుగా 130 కి.మీ హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి అన్ని న్యాయపరమైన సమస్యలను అధిగమిస్తూ రెండు-మూడేళ్లలోనే పూర్తయింది, అదేవిధంగా హైదరాబాద్ ( టి ఎస్ పి పి ఏ ) నుండి మన్నెగూడ వరకు 50 కిలోమీటర్ల రహదారి పూర్తయి ఉంటే ఈరోజు ఈ దారుణం జరిగేది కాదు, రహదారి పనులు పూర్తి చేయడానికి న్యాయపరమైన సమస్యలను త్వరితగతిన అధిగమించి రహదారి విస్తరణ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేయకుండా కాలయాపన చేయడంవల్ల జరిగిన ఈ సంఘటన చాలా బాధాకరం.ప్రభుత్వం ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి వస్తున్న న్యాయపరమైన సమస్యలను తక్కువ కాలంలో పరిష్కరించుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి. సుమారుగా 10 నెలలలో పూర్తి కావలసిన హైదరాబాద్-మన్నెగూడ జాతీయ రహదారి పనులను ఏడేళ్ల యిన పూర్తి చేయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం చాలా బాధాకరం.జాతీయ రహదారి పనులను హైదరాబాద్-మన్నెగూడ వరకు సకాలంలో పూర్తి చేయడంలో విఫలమైన ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రివర్యులు, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తమ పదవులకు రాజీనామా చేసి రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకొని సమర్థవంతమయిన నూతన నాయకత్వానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం.3000 ఎకరాలలో దామగుండం రాడార్ స్టేషన్ ఏర్పాటు విషయంలో పర్యావరణ అనుమతులు ఇచ్చిన విధంగానే హైదరాబాద్-మన్నెగూడ జాతీయ రహదారి విషయంలో కూడా అనుమతులు ఇవ్వాలని అని ముకుంద నాగేశ్వర్ కోరుకున్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి.
- ప్రతి గ్రామంలో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేయాలి:
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చుండ్రుగొండ

**డిసెంబర్ 3 (ప్రత్యక్షేత్రం):సత్తుపలి**



మొన్న అకస్మాత్తుగా వచ్చిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని పండించిన పంటకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్,అఖిలభారత రైతుకూలీ సంఘం(%AIKMS%)జిల్లా సహాయ కార్యదర్శి కుంజ కృష్ణ అన్నారు.చంద్రుగొండ మండలంలో పార్టీ సభ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ వరకుటి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారి ప్రసంగిస్తూ ఆరు కాలం కష్టపడి రైతు పంటకు మొన్న వచ్చిన అకాల వర్షాలతో పండించిన పంట మొత్తం కలిసి ముద్ద యిందని వీటిని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వలన మధ్య వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని దీంతో పండించిన పంటకు సరైన ధర రాకపోవడం తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు కోరారు. పంటల కోసం ఆలు పుస్తెల్ని తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చి పెట్టుబడి పెట్టి పంట పండిస్తే ఆదాన్యం మొన్నటి వర్షాలకు తడిసి ముద్ద యిందని వారు అన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన రోజు మాత్రమే రైతు రాజవుతాడని వారు అన్నారు. అలాగే రైతు సంక్షేమం కోసం పాటుపడతామని చెబుతున్న పాలకులు ప్రతి గ్రామంలో సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసి చూపించాలని వారు అన్నారు సన్నధాన్యాలకు బోనసిస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని సన్నాలకు బోనస్ చెల్లించాలని రెండు లక్షల రుణమాఫీ చేయాలని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కినాక బుద్ధి మార్చుకున్న పద్ధతిలో హామీలను మర్చిపోయారని వారన్నారు ఈ హామీలను నెరవేర్చకపోతే ఉద్యమాలు తప్పవని వారన్నారు. ఈ సమావేశంలో ములుగు లో జరిగిన ఏడుగురు ఎన్కౌంటర్ బూటకపు ఎన్ కౌంటర్ అని ప్రజల కోసం పోరాడు తున్న వారిపై కాల్పులు జరిపి హతమార్చడం ఎన్కౌంటర్లు చేయడం మంచిది కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు కుంజ కృష్ణ,సవాల్ల ఆదినారాయణ,రాజేష్, జరీనా రమేష్,భీముడు, బాలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదగా దివ్యాంగ టోర్నమెంట్ గోడపత్రిక ఆవిష్కరణ




**విశాఖపట్నం, డిసెంబర్ 3(ప్రజాక్షేత్రం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ డెవలప్మెంట్ అసోసియేషన్ తొలి సారిగా డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు హిందుస్థాన్ జింక్ క్రికెట్ మైదానంలో దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పది జిల్లాల నుండి పది టీములు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్ల శ్రీనివాసరావు చేతుల మీదుగా టోర్నమెంట్ గోడపత్రికని ఆవిష్కరించారు, అనంతరం మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటి సారిగా జరుగుతున్న టోర్నమెంట్ దీంట్లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ నిర్వహణకు సపోర్ట్ గా నిలిచిన ఊరుకూటీ చైతన్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరుకూటి చైతన్య (సోషల్ ఆక్టివిటీస్, ) విశాఖ విజయనగరం శ్రీకాకుళం జిల్లాల హ్యూమన్ రైట్స్ (ప్రెసిడెంట్ది ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్) ,ప్రసాద్ యాదవ్ (ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్) సోషల్ మీడియా , దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మణికంత, హేమ సుంధర్.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**విశాఖ, దక్షిణం, డిసెంబర్ 3 (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ద్వాక్రా బజార్ వద్ద గల ది ఎబిలిటీ పీపుల్స్ స్వచ్ఛత సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికలాంగులకు కల్పించే సదుపాయాలు సదుపాయాలపై ఆరా తీశారు . రోడ్లు ప్రమాదాల్లో గాయపడిన, వెన్నుపూస గాయపడిన వారికి పునర్ నివాస కేంద్రంగా ఉపయోగపడుతుందని నిర్వహకులు తెలిపారు. అదే విధంగా జీరో నుంచి ఎనిమిది సంవత్సరాల పిల్లలకు వికలాంగులకు వైద్య సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఈరోజు నుంచి తెల్లరేషన్ కార్డులు ఉన్నవారికి ఫిజియోథెరపీతో పాటు వైద్య సదుపాయం ఉచితంగా కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదగా 22 మంది పిల్లలకు కృత్రిమ అవయవాలు, వీల్ చైర్స్ ను అంద జేశారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని , దివ్యంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని సంస్థ ప్రతినిధులను అభినందించారు. స్వచ్ఛంద సంస్థ కోరిక మేరకు జనవరి నెలలో సీఎం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని ఆహ్వానిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ది ఎబులిటీ పీపుల్స్ సంస్థ డైరెక్టర్ అండ్ ఫౌండర్ దిలీప్ పాత్ర మరియు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో ముద్రగడ గిరిబాబుకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు




**ఏలేశ్వరం డిసెంబర్ 03 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం తనయుడు ముద్రగడ గిరిబాబుని నియమించడంతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి శ్రేణులతో ముద్రగడ నివాసం కోలాహాలంగా మారింది.ఏలేశ్వరం నగర పంచాయతీ మూడో వార్డ్ కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో ఆయనని పలువురు వైసీపీశ్రేణులు మర్యాదపూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నేత గిరిబాబు నాయకత్వంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవిందుతో పాటు యర్రవరం సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు దలే చిట్టి బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేరు కృష్ణ,గుల్లంపూడి గంగాధర్, యువ నాయకులు బీశెట్టి స్వామి,బుద్ధ గణేష్,శేఖర్, చిలకమర్తి వెంకట రమణ, చిలకమర్తి భాస్కర్ తదితరులు గిరిబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆలయ క్యాలండర్ ఆవిష్కరణ

**దమ్మపేట డిసెంబర్ 3 (ప్రజాక్షేత్రం):**



మండల కేంద్రంలో గండుగులపల్లిలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తన నివాసంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతారామచంద్రస్వామి ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# చైతన్య కళాశాలలో విద్యార్థులపై మితిమీరిపోతున్న లెక్చరర్ల ఆగడాల

**శేరిలింగంపల్లి డిసెంబర్ 03 (ప్రజాక్షేత్రం):**

శ్రీ చైతన్య కాలేజీ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కాలేజీలో లెక్చరర్ల వేధింపులు, యాజమాన్యం ఒత్తిడిలు తట్టుకోలేక విద్యార్థులు అర్ధాంతరంగా తనువులు చాలిస్తున్నారు. విద్యార్థుల పై వేధింపులకు శ్రీ చైతన్య కాలేజీ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది. నగరంలోని శ్రీ చైతన్య కాలేజీలలో లెక్చరర్ల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మొన్నటికి మొన్న మదీనగూడ కాలేజీలో విద్యార్థినుల పట్ల కెమిస్ట్రీ లెక్చరర్ అసభ్యంగా ప్రవర్తించగా తాజాగా మదీనాగూడ భారతి భవన్ శ్రీ చైతన్య కాలేజీలో వైస్ ప్రిన్సిపల్ శివ విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు స్నాప్ చాట్ లో అసభ్యకరంగా మెసేజ్ లు చేసిన మరో ఘటన వెలుగులోకి వచ్చింది. మదీనాగూడ భారతి భవన్ డే స్కాలర్ క్యాంపస్ లో వైస్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న శివ గత కొంతకాలంగా విద్యార్థినులకు స్నాప్ చాట్ లో మెసేజ్ లు చేస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్ లను మీడియాకు అందించారు. ఇవాళ వైట్ డ్రెస్ లో చాలా అందంగా ఉన్నావు, నీకు లవర్ ఉన్నాడు. ఏంట్రా నా మీద కోపమా.. నువు కోపంగా ఉన్నావని నేను కాలేజీకి రాలేదు. నువు హర్ట్ అయితే నేను ఉండలేను. అందమైన మొహాలు ఇక్కడే ఉన్నాయి. నువు ఎక్కడున్నావు ఇంకా రాలేదు. నీకోసం ఎదురుచూస్తున్నాను అంటూ అనేక మెసేజులు విద్యార్థినిలకు పంపాడు. విద్యార్థినులు ఆయన మెసేజ్ లకు రిప్లై ఇవ్వకపోతే నా మెసేజ్ ఇంకా చూడలేదు ఏంటి. అంత బిజీనా అంటూ ఇలా విద్యార్థినిలకు పంపిన అనేక మెసేజ్ లు స్నాప్ చాట్ లో ఉన్నాయి. ఈ విషయం విద్యార్థి సంఘాల దృష్టికి రావడంతో మంగళవారం ఉదయం నవతెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కుమార్, ఏఐఎస్ఎఫ్ శేరిలింగంపల్లి సెక్రటరీ ధర్మతేజ ఇతర విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మియాపూర్ పోలీసులు కాలేజీ వద్దకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ శివ తమను వేధిస్తున్నాడని, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు విద్యార్థినులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. ఇంట్లో చెబితే మీకు మార్కులు వేయమని, ప్రాక్టికల్స్ లో ఫెయిల్ చేస్తామని బెదిరించారని, అందుకే తాము ఎవరికీ చెప్పుకోలేక, సార్ వేధింపులు భరించలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇదే విషయం పై కాలేజీ ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్తే మీరు బట్టలు తీసి డ్యాన్స్ చేస్తుంటే వీడియోలు తీయలేదుగా.. దానికే ఎందుకు అంత ఫీల్ అవుతున్నారని తమను ఇబ్బంది పెట్టేలా మాట్లాడారని పలువురు విద్యార్థినులు విద్యార్థి సంఘాల దృష్టికి తీసుకువచ్చారు. వైస్ ప్రిన్సిపల్ శివపై చర్యలు తీసుకోవాలి.. శ్రీ చైతన్య



కాలేజీ మదీనాగూడ బ్రాంచ్ వైస్ ప్రిన్సిపల్ ను విధుల్లో నుండి గత 5 రోజుల క్రితమే తొలగించామని కాలేజీ యాజమాన్యం చెబుతుండగా, అతను సోమవారం కూడా కాలేజీలో ఉన్నట్లు విద్యార్థినులు చెబుతున్నారు. సోమవారం మ్యాన్ వల్ అటెండెన్స్ ఎంట్రీలో లెఫ్ట్ అని రాసినట్లు ఉందని, అంటే అతన్ని కాలేజీ నుండి ఇంకా తొలగించలేదని, వెంటనే తొలగించి కేసులు పెట్టాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థి సంఘాల ఆందోళన.. డ్రైవర్లను పిలిపించిన యాజమాన్యం.. విద్యార్థినిల పట్ల లెక్చరర్ల వేధింపులకు నిరసనగా పలు విద్యార్థి సంఘాలు కాలేజీలో ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం విద్యార్థుల బస్సు డ్రైవర్లను కాలేజీలోకి పిలిపించింది. దీంతో విద్యార్థి సంఘాల మీద దాడికోసమే పిలిచారని, ఇక్కడ తాము ధర్నా చేస్తుంటే ఎలా వారిని పిలుస్తారని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి.

# దివ్యాంగుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

## - పి ఎస్ సి చైర్మన్ అరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి డిసెంబర్ 03 (ప్రజాక్షేత్రం):**

మంగళవారం నాడు ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలను చందానగర్ పిజిఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, దివ్యాంగులను సమాజంలో ఎటువంటి వివక్ష లేకుండా చూడాలని, సమానత్వం గా చూడలని, సమాజంలో ప్రతి ఒక్కరినీ సమానంగా చూడలని , దివ్యంగులు ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్లాలని ,వారు ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తెలియచేసారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (%+ఎవీజ%) సంస్థ మరియు %ూశ్రీఱఎషీ% ఇండియా సంస్థ సమన్వయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో





ఉన్న విభిన్న ప్రతిభావంతులకు(దివ్యాంగులకు) ఉచిత ఉపకరణాలను , సహాయ పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది అని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసు తో దివ్యాంగుల కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు అని, కోట్ల రూపాయలు వెచ్చించి ఆసరా ఫించన్, ఉచిత సహాయ పరికరాలు పంపిణీ చేస్తుంది అని దివ్యాంగులు సమాజంలో మన అందరి మధ్య కలివిడిగా తిరిగేలా వారి కాళ్ళ పై వాళ్ళ నిలబడేలా ఆత్మ స్థైర్యం నింపారని, వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలన్నారు . ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు(దివ్యాంగులకు) శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో 128 మందికి , చందానగర్ సర్కిల్ పరిధిలో 143 మందికి మొత్తం 271 మంది దివ్యాంగులకు వీల్ ఛైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, బ్లైండ్ స్టిక్స్ , ఉత కర్రలు వంటి , వివిధ పరికరాలు అందచేయడం జరిగినది అని దివ్యంగుల కు ఎంతగానో ఉపయోగపడుతుందిని, వారికి చేదోడు వాదోడుగా నిలుస్తాయి అని, అర్హులైన ప్రతి ఒక్కరికి మరిన్ని ఉపకరణాలు రాబోయే రోజులలో దశల వారిగా అందచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో చందానగర్, శేర్లింగంపల్లి ఉప కమిషనర్లు మోహన్ రెడ్డి, ముకుంద రెడ్డి ఎంబీసీ చైర్మన్ జె. జైపాల్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉషారాణి ,మల్లేశ్వరి దివ్యాంగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీ వీ హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ఆమరణ నిరాహార దీక్ష..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధిడిసెంబర్3( ప్రజాక్షేత్రం):**

మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వివిధ వికలాంగుల సమస్యలపై ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది.అసెంబ్లీ ఎన్నికల మేనిపెస్టో లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం,వికలాంగులకు 4016 రూపాయల నుండి 6016 రూపాయలకు,వృద్ధులు, వితంతువుల ఆసరా పెన్షన్ లను 2016 రూపాయలను 4016 రూపాయలకు,పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచనందుకు,మంగళవారం ప్రపంచవికలాంగులదినోత్సవం సందర్భం గా కొడంగల్ నియోజకవర్గం లో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది.

**ప్రధాన డిమాండ్ లు :-**

తెలంగాణలో ఖాళీగా వున్నా బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చెయ్యాలి,ఎలాంటి షరతులు లేకుండా, నడవ లేని వారికీ 3 వీలర్ మోటార్ బైక్ లు ఇవ్వాలి.బ్యాంకు లతో సంబంధం లేకుండా వికలాంగులకు పది లక్షల రూపాయల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. ఆర్ టీ సి బస్సులలో వికలాంగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి.మహిళా శిశు సంక్షేమ శాఖా నుండి, వికలాంగుల సంక్షేమ శాఖాను వేరు చెయ్యాలి.పంచాయతీ నుండి పార్లమెంట్ మేరకు ఎన్నికల్లో 5%రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.దళిత బందు, బీసీ బందు మాదిరిగానే వికలాంగుల బందు పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు మహిళ అధ్యక్షులు సుమతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు,జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్, వివిధ జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవాలు %BRS% నాయకులతో ఎలా చేస్తారు -మడకం శ్రీను



**ములకలపల్లి డిసెంబర్ 3 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట నియోజకవర్గం ముల్కలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో తుమ్మల అనుచరులు అడపా నాగేశ్వరావు గారు కారం సుధీర్ గారు కాంగ్రెస్ పార్టీ విజయోత్సవాలు ముత్యాలంపాడు లో వృద్ధులకు దుప్పట్ల పంపిణి కార్యక్రమాని %BRS% నాయకులతో కలిసి జరుపు కోవడాని ముత్యాలంపాడు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారని తెలియదా లేక కావాలనే %BRS% నాయకులతో కలిసి ఈ కార్యక్రమం చేశారా అని మండి పండుతున్నారు. స్థానిక ఎన్నికలో కూడా %BRS% నాయకులతో కలిసి పని చేస్తారు అనే అనుమానం వ్యక్తం చేశారు . కాంగ్రెస్ పార్టీ కి చెడ్డ పేరు తెస్తే సహించేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు మడకం రవి, మడకం నరసింహారావు, పొడియం వెంకటకృష్ణ, కుంజ రాజేష్, కుంజ సురేష్,మడకం వెంకటేష్, మడివి హరినాధ్, పొడియం రాజు, కణితి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి గీతాలతో మహావడిపూజ




**పెద్దేముల్ డిసెంబర్ 3(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో అయ్యప్ప స్వామి మహావడిపూజ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో గ్రామం మొత్తం మార్మోగింది. ఈ కార్యక్రమాన్ని దొరోళ్ళ వెంకటమ్మ అంజిల్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మహావడిపూజ నిర్వహించారు. ఈ మహావడిపూజ మహెూత్సవానికి తాండూరు పరిసర ప్రాంతంలోని వివిధ గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు, భక్తులు భారీగా తరలివచ్చి పూజలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు అందరు కలిసి అయ్యప్ప స్వామిని శ్రీ పాండురంగ స్వామి దేవాలయం నుండి పల్లకిలో ఊరేగిస్తూ పూజ స్థలానికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంలో గ్రామ పెద్దలు అంజిల్ రెడ్డి కుమారులు.. ప్రకాష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకుభిక్షను ఏర్పాటు చేశారు. దీంట్లో భాగంగా గ్రామస్తులకు అందరికీ అన్నదానం ఏర్పాటు చేసి భోజనాలు తినిపించారు.



## దళిత బంధు పథకం స్థానంలో కాంగ్రెస్ తెస్తామన్న అంబేద్కర్ అభయ హస్తం పథకం ఏమైంది..?

### - మర్పల్లి మండల జెడ్పిటిసి కంటెస్టేంట్ బి. జె. పి అభ్యర్థి జంగం జైపాల్.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 ( ప్రజాక్షేత్రం):**

గత ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం తీసుకువచ్చిన దళిత బంధు పథకం సక్రమంగా అమలు చేయలేక పోయిందని దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం తీసుకొస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు దాని ఊసేతడం లేదు బి.ర్.స్ కాంగ్రెస్ పార్టీ లు దళితుల జీవితాలతో చెలగాటంఆడుతూ ద్రోహం చేశాయని బీజేపీ మార్పల్లి జెడ్పిటిసి కంటెస్టెంట్ అభ్యర్థి జంగం జైపాల్ మండిపడ్డారు. అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని అర్హులైన దళిత సమాజానికి అందరికీ ఇవ్వాలని స్థానిక మార్పల్లి మండల తహసీల్దార్ గారిద్వారా రమెమోరాండం సమర్పించి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారువారు పత్రిక విలేకర్లతో మాట్లాడుతు దళిత బంధు పథకం దళిత ప్రజానీకానికి అందని ద్రాక్షగా మారిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తాని తీసుకొస్తా అనే హామీ ఇచ్చింది తప్ప ఆచరణలో




చేసిందేమీ లేదన్నారు కనీసం ఇటీవల కాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఈ పథకం ప్రస్తావన లేదని దళిత బంధు పథకానికి కూడా నిధులు కేటాయించలేదన్నారు. దళిత బంధు పథకానికి మంగళం పాడటంతో పాటు అంబేద్కర్ అభయ హస్తాన్ని కాంగ్రెస్ సర్కారు ఆటుకెక్కించింది అని ఆయన విమర్శించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దళిత ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు పథకం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వస్తామన్న అంబేద్కర్ హస్తం పథకాన్ని రాష్ట్రంలో అర్హులైన దళితులందరికీ అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బలరాం గౌడ్, బి. సి మోర్చా జెనరల్ సెక్రెటరీ నాగన్న,శ్రీమంత్ కుమార్,మైపాల్ రెడ్డి, సురేష్, తులజన్న,కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సవిత టీచర్ కుటుంబానికి రూ.లక్ష ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత

**పెద్దేముల్ డిసెంబర్ 3(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా విధులు నిర్వర్తించి, ఈ మధ్యకాలంలోనే బెన్నూరు పాఠశాలకు బదిలీపై వెళ్లిన సవిత టీచర్ మృతి చెందడంతో వారి కుటుంబానికి పిఆర్టియు తెలంగాణ యూనియన్ పక్షాన రూ.లక్ష ఇన్సూరెన్స్ డబ్బులను కుటుంబ సభ్యులు శివప్రసాద్ టీచర్ కు యూనియన్ సభ్యులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ... సవిత టీచర్ మరణం మా అందరినీ హృదయాలను కలచివేసింది అని ఆయన అన్నారు. దురదుష్టావశాత్తూ.. ఇలా అర్థరహితంగా తనువు చాలించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సవిత టీచర్ కుటుంబానికి పిఆర్టియు యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్ర శేఖర్, గౌరవ అధ్యక్షులు వెంకట్ రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ ,పెద్దేముల్ మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ రెడ్డి గారు, %K%.శ్రీనివాస్ ,గద్దె గోపాల్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలెక్టర్ ప్రతీక్ జైన్..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్3( ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న పనుల్లో నాణ్యత ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వికారాబాద్ రాజీవ్ నగర్ కాలనీ సమీపంలో నిర్మించిన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రారంభం చేయనున్నారు క్రమంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని జనరల్ వాళ్లు, ఆపరేషన్ థియేటర్, ఐసీయూలను పరిశీలించారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి సూచించడం జరిగింది.

## వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట డిసెంబర్ 3 (ప్రజాక్షేత్రం):**

మండలం పట్వారిగూడెం గ్రామంలో సీతారామచంద్ర స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ కోపరేటివ్ డైరెక్టర్ బోలికొండ నాగేశ్వరరావు గారి మనవడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసిన అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరావు గారు, పానుగంటి రాంబాబు గారు తదితరులు పాల్గొన్నారు.

